ప్రజాశక్తి
ఆదివారం 17 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

విజయసాయిరెడ్డితో బాలినేని భేటీ

జిల్లాలో తాజా పరిస్థితులపై సుదీర్ఘ మంతనాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం నాడు హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. సుమారు రెండు గంటలకు పైగా ఈ భేటీ జరిగింది. పార్టీలో తాజాగా పరిణామాలు, అభ్యర్థుల ఎంపిక, అధిష్టానం చేపట్టిన మార్పులు, చేర్పులపై చర్చ నడిచినట్లు సమాచారం. అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై బాలినేని ఈ సందర్భంగా విజయసాయిరెడ్డితో తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమించిన కొండపి, అద్దంకి, సంతనూతలపాడు సమన్వయకర్తల వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. జిల్లా పగ్గాలు అప్పగించామని చెప్పి తర్వాత పార్టీలో తీసుకునే నిర్ణయాలు ఏమీ తనకు కనీసం సమాచారం కూడా లేకుండా చేస్తున్నారని బాలినేని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. కొత్తగా మార్పులు చేపట్టిన చోట బాలినేని పాత్ర లేనందున పార్టీ వర్గాలు కూడా అంటీముట్టనట్లుగా ఉన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఇదే జరుగుతోంది. మంత్రి ఆదిమూలపు సురేష్‌కు కొండపి కేటాయించారు. ఆయన ▶ 2లో

విజయసాయిరెడ్డితో బాలినేని

ఒంగోలులో ఎలక్షన్ సింబల్ ఆకారంలో నిలబడిన విద్యార్థులు

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోండి

జేసీ శ్రీనివాసులు

▶ 8లో

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

చెరుకుపల్లిలో చీపుర్లతో ఊడుస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

- ఐదోరోజూ అదే తీరున పోరాటం
- తాళాలు పగలగొట్టడంపై స్టేషన్లలో ఫిర్యాదులు
- ఒంగోలులో మద్దతు ప్రకటించిన జనసేన పార్టీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అంగన్‌వాడీల సమ్మె తీవ్రతరమైంది. ఐదోరోజూ విజయవంతంగా కొనసాగింది. ప్రాజెక్టు కార్యాలయాల వద్ద అంగన్‌వాడీలు పెద్దఎత్తున బైఠాయింపులు కొనసాగాయి. అందరూ వారికి ఇచ్చిన యూనిఫారమ్ చీరెలను కట్టుకొని కూర్చున్నారు. జిల్లాఅంతటా సమ్మె మార్మోగి పోతోంది. బలవంతంగా కేంద్రాల తాళాలు పగలగొట్టినా వాటి నిర్వహణ గాలికొదిలేశారు. మళ్లీ అంగన్‌వాడీలు వెళ్లి తాళాలు వేస్తున్నారు. ఈ దౌర్జన్యాలపై ఒంగోలు, శింగరాయకొండలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపట్లలో కళ్లకు గంతలు కట్టుకొని, చీరాలలో చెవిల పూలతో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. చెరుకుపల్లిలో పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం వద్ద చీపుర్లతో ఊడ్చి.. నిరసన తెలియజేశారు. కొల్లూరులో ఉరి తాళ్లతో నిరసన తెలిపారు.

అంగన్‌వాడీల పోరాటంపై రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదు. మరో వైపు మంత్రి బొత్స సత్యనారాయణ తాళాలు పగలగొట్టాలని ఆదేశాలు ఇవ్వలేదని ప్రకటించారు. అంటే ఎవరిని మెప్పించడానికి అధికారులు ఇలా చేశారు? వైసిపి నేతల పాత్ర ఎంత? వాలంటీర్ల జోక్యం ఎంతనేదీ ఇప్పుడు తేల్చాలి. చిన్నచిన్న ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపడితే ఇలా చేస్తారా? సమ్మెను విచ్ఛిన్నం చేయడానికే పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు. సిఎం ఇచ్చిన హామీని అమలుచేయాలని ఎవరైనా ఆలోచించారా? అంటే లేదు. పైగా అంగన్‌వాడీలనే బెదిరిస్తున్నారు. అయినా అంగన్‌వాడీలు ఉక్కు సంకల్పంతోనే సమ్మెలో ▶ 2లో

చీరాలలో చెవిలో పూలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కొల్లూరుతో ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

పోలీసు పహారాలో విచారణ..

- అధికారులకు సవాల్‌గా ఓటరు దరఖాస్తుల పరిశీలన
- పర్చూరులోనే ప్రత్యేక పరిస్థితి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో భాగంగా దాఖలయిన దరఖాస్తుల విచారణ అంశం అధికారులకు సవాల్‌గా మారింది. గతంలో ఎన్నడూలేని రీతిలో అత్యధికంగా దరఖాస్తులు రావడంతో పాటు అధికార, ప్రతిపక్ష నేతల నుంచి విపరీతమైన ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. పోలీస్ పహారా మధ్య ఓటరు దరఖాస్తుల విచారణ జరపాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఇప్పటివరకు 1,81,126 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఫారం-6 దరఖాస్తులు 70,611 రాగా, ఫారం-7 ధరఖాస్తులు 60,456, ఫారం-8 దరఖాస్తులు 49,968 వచ్చాయి. జిల్లాలో పర్చూరు నియోజకవర్గం మినహా మిగతా అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల దరఖాస్తుల విచారణ ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారులు విచారణ జరుపుతున్నారు.

పర్చూరు నియోజకవర్గంలో 40 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, అవన్నీ ప్రతిపక్ష టిడిపి సానుభూతిపరులకు చెందినవని భావిస్తున్న పర్చూరు అధికార పార్టీ నేతలు భారీ ఎత్తున ఓట్ల తొలగింపులకు అక్రమంగా ఫారం-7 దరఖాస్తులు చేశారు. దీంతో పర్చూరులో ఫారం-7 దరఖాస్తులు రికార్డు స్థాయిలో 22,711కి చేరుకున్నాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒకరు 5 దరఖాస్తుల వరకు దాఖలు చేయవచ్చు. కానీ పర్చూరులో గంపగుత్తగా ఒక్కొక్కరూ 100 నుంచి 200 వరకు ఫారం-7లు ఇచ్చారు. గతంలో ఒకసారి ఇదే రీతిలో దరఖాస్తులు రాగా అధికారులు విచారణ జరిపి స్థానికత ప్రకారం ఓట్లను ఉంచారు. ఓటర్లుగా ఉన్నవారు తమ స్థానికతకు సంబంధించి తగిన ఆధారాలు చూపించారు. తిరిగి మళ్లీ పలు గ్రామాల్లో గంపగుత్తగా ఫారం-7 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇలా ఒక్కొక్కరూ అధికసంఖ్యలో దరఖాస్తులు ఇవ్వకూడదని, అలా ఇస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా బల్క్‌గానే దరఖాస్తులు వచ్చాయి. పర్చూరులో గతంలో 15 వేల వరకు ఫారం-7 దరఖాస్తులు రాగా డిసెంబరు 1 నుంచి 9వ తేదీ మధ్యలో మరో 7500 వరకు వచ్చాయి. ఓట్ల తొలగింపు కోసం అధికార పార్టీకి చెందినవారు ఫారం-7ను అస్త్రంగా వాడుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఒక్కొక్కరూ పదుల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చారు. గతంలో ఒకసారి తమ స్థానికతను సంబంధించి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన ఓటర్లు పదేపదే విచారణను ఎదుర్కోవాల్సి రావడంతో అలా ఫారం-7 ధరఖాస్తులు చేసిన వారిని నిలదీయాలన్న నిర్ణయానికి వస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల సదరు ఫారం-7లు తాము దాఖలు చేయలేదని, ఎవరో తమ పేరుతో చేశారని చెబుతున్నారు. కొందరు విచారణ సమయంలో అధికారుల ముందుకు రావడం లేదు. మూడు రోజుల క్రితం అనంతవరంలో జరిగిన దరఖాస్తుల విచారణకు డిఎస్‌పి పర్యవేక్షణలో ఇద్దరు సిఐలు, పలువురు ఎస్‌ఐలు, స్పెషల్ పార్టీ పోలీసుల పహారాల్లో విచారణ జరిగింది. అక్రమ పద్ధతిలో ▶ 2లో

యద్దనపూడి మండలం, గన్నవరంలో ఓటరు దరఖాస్తుల విచారణ వద్ద పోలీసులు పహారా కాస్తున్న దృశ్యం

'సమగ్ర శిక్ష అభియాన్' ఉద్యోగుల పెన్‌డౌన్

▶ 8లో

ప్రకాశం, బాపట్ల ఎస్పీలు మల్లికగర్గ్, వకుల్‌జిందాల్‌కు అవార్డు అందజేస్తున్న డిజిపి

ఎస్పీలకు డిజిపి అవార్డులు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం, బాపట్ల జిల్లా

ప్రకాశం జిల్లా ఎస్పీ మలికగర్గ్ డిజిపి డిస్క్ అవార్డును డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ద్వారా శనివారం అందుకున్నారు. 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, తదితర విభాగాలలో ఎస్పీఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు అందజేశారు. మద్దిపాడు పియస్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం.కృష్ణమూర్తికి డి.జి.పి కమెండేషన్ డిస్క్‌ను అందుకున్నారు.

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ 2022 సంవత్సరంలో సాధించిన ఉత్తమ ప్రగతికిగానూ డిజిపి కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్‌ను డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ద్వారా శనివారం అందుకున్నారు. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే ఏఎస్ఐ రాజ్‌కుమార్ నేరచేధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర డిజిపి ద్వారా బ్రోంజ్ మెడల్‌ను అందుకున్నారు.

పోలీసు పహారాలో విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

తమ ఓట్లు తొలగించాలని కోరుతూ ఫారం-7 దరఖాస్తులను అధిక సంఖ్యలో దాఖలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు కేసులు నమోదు చేయాలని టిడిపికి చెందిన వారు ఎన్నికల అధికారులను కోరుతున్నారు. ఈ మేరకు పర్చూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట నారాయణ, ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు తహశీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. దరఖాస్తుల విచారణ సందర్భంగా గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

జిల్లాలో కొత్తగా ఓటర్ల చేర్పులు, తొలగింపుల కోసం బల్క్ అప్లికేషన్లు తీసుకోబడవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఇటీవల జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తెలిపారు. జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపుల కోసం బల్క్ అప్లికేషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అయినా పర్చూరులో మాత్రం బల్క్‌గా దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి. కాగా జిల్లాలో ఇప్పటివరకు ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల కోసం 1,81,126 దరఖాస్తులు రాగా.. విచారణ జరిపి 20,827 తిరస్కరించడం జరిగింది. 1,31,793 దరఖాస్తులు అనుమతించి ఓటర్లు జాబితాలోకి చేర్చే ప్రక్రియ జరుగుతుంది. మరో 28 వేల దరఖాస్తులను విచారించాల్సి ఉంది.

దరఖాస్తుల వివరాలివీ..

వేమూరులో 22,933, రేపల్లె 30,008, బాపట్లలో 24,268, పర్చూరులో 42,424, అద్దంకిలో 33,167, చీరాలలో 28,326.. మొత్తం 1,81,126 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 20,827 తిరస్కరించగా.. ఓటర్ల జాబితాలో చేర్చేవి 1,31,793 ఉన్నాయి. పెండింగ్‌లో 28,506 దరఖాస్తులు ఉన్నాయి.

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా వెనుక్కు రావడం లేదు. సిఎం జగన్ తమకు ఇచ్చిన హామీని అమలుచేయాలనే డిమాండ్ మార్మోగుతోంది. పలురూపాల్లో నిరసనలు చేస్తున్నారు. నల్ల చీరలు కట్టి ర్యాలీలు చేపడుతున్నారు. మోకాళ్లపై నిలబడి మొరపెట్టుకుంటున్నారు. అయినా పాలకులు కనికరించడం లేదు. మంత్రికి గానీ, ఎమ్మెల్యేలకు గానీ పట్టడం లేదు. అందరూ ఎన్నికల గోలలో ఉన్నారు. టిక్కెట్టు వస్తుందా? లేదా? అనే దానిపైనే దృష్టి పెట్టారు. శనివారం నాడు జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగించారు. ఇక రాజకీయపార్టీల మద్దతు పెరుగుతోంది. వామపక్షాలు ఇప్పటికే అండగా ఉన్నాయి. తెలుగుదేశం, కాంగ్రెసు ఈ పాటికే మద్దతు ప్రకటించాయి. శనివారం నాడు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ ఒంగోలులో సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల శిబిరాన్ని సందర్శించారు. మద్దతు ప్రకటించారు.

విజయసాయిరెడ్డితో బాలినేని భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా అక్కడ అడుగు పెట్టలేదు. మిగతా స్థానాలపై ఏ నిర్ణయం తీసుకుంటున్నారనేది తనకు తెలియడం లేదని బాలినేని ఈ సందర్భంగా ప్రస్తావించారని సమాచారం. జిల్లాలో ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో తన ప్రాధాన్యతలు, సిఫార్సులను పరిగణలోకి తీసుకుంటారా? లేదా? స్పష్టంగా చెప్పాలని బాలినేని ఈ భేటీలో విజయసాయిరెడ్డిని ప్రశ్నించారని సమాచారం. వీరిద్దరి భేటీపై పార్టీ నేతల్లో ఉత్కంఠగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం కొంతకాలంగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, పరిస్థితులే అక్కడ చర్చ జరిగి ఉంటాయని పార్టీ నేతలు అంటున్నారు.

చైర్మన్ సీటును మైనార్టీలకు ఇస్తారా?

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మాట్లాడుతున్న మొహమ్మద్ ఫరూక్ షుబ్లి

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ సీటును ముస్లిం మైనార్టీల కోసం త్యాగం చేస్తారా అని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ షబ్లీ పాలకులకు సవాల్ విసిరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజకీయ చైతన్య సదస్సు కార్యక్రమం మార్కాపురం కమిటీ అధ్యక్షులు మొఘల్ జాబిర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫరూక్ షుబ్లి హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధికార వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంటే వాటిని ప్రశ్నిస్తే కేసులు, ప్రశంసిస్తే పదవులు అన్న విధంగా ప్రభుత్వ వైఖరి ఉందంటూ ఎద్దేవా చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ వర్గాలు ఒక తాటిపై వచ్చి ముస్లిం సమాజాన్ని అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, సమితి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది సలీం పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ గఫూర్, ఉలమా వింగ్ సభ్యులు షబ్బీర్, ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, షేక్ నాసర్ సాహెబ్, సయ్యద్ నాయబ్ రసూల్, ట్రెజరర్ తాజ్, షాదా, కబీర్, షాకిర్, సిలార్, జిలాని పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలంలో వైసీపీ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. రాచర్ల మండలం, యడవల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు వైసీపీని వీడిన గంటల వ్యవధిలోనే వైసీపీకి మరో షాక్ ఇచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుడిమెట్ట పంచాయతీ, జి కొత్తపల్లె గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డిల సమక్షంలో రాచర్ల మండల మాజీ ఎంపీపీ రెడ్డిపతిలక్ష్మిగారి లక్ష్మీదేవి, గుడిమెట్ట పంచాయతీ వైసీపీ సర్పంచ్ రెడ్డిపతిలక్ష్మీ గారి కాశిరెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు, వారి అనుచరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని నూకసాని బాలాజీ, ముత్తుముల అశోక్‌రెడ్డిలు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపుకు కృషి చేస్తామని వారు వాగ్దానం చేశారు.

తిమ్మాపురంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు వ రా ట ా ్ల డ ా ర ు . చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బరత్నం, శేషాద్రి, చంటి, నాగేంద్రబాబు, రవి, ఈదర మల్లయ్య, లాయర్ కాశయ్య, కటికల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది.

ఆంధ్రప్రదేశ్, బాపట్లజిల్లా (గతంలో ప్రకాశం) కు చెందిన ఇంకొల్లు మండలం ఇంకొల్లు రెవిన్యూ గ్రామానికి చెందిన గాలి రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లుకీ చెందిన పాస్‌పోర్ట్ పోయినది. ది 14-12-2023న మా ఇంటివద్ద నుంచి మెయిన్ సెంటర్ లోని జిరాక్స్ సెంటర్‌కీ ద్విచక్రవాహనం పై వెళ్తావుండగా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ L6599700 నెంబర్ పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది మా చిరునామాకు అందజేయ వలసిందిగా ప్రార్థిస్తున్నాము.

మా చిరునామా
గాలి రాజేష్ S/o వెంకటేశ్వర్లు,
ఇంకొల్లు(మండలం) & (గ్రామం),
పోలేరమ్మ గుడి దగ్గర .
హౌస్ నెంబర్ : 6-138.
సెల్ నెంబర్. 9164356633.

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 45/2023

మోపూరి శ్రీనివాసరెడ్డి ...వాది
వర్సెస్
పిడుగు వెంకటేశ్వర రెడ్డిఏ వెంకటేశ్వర్లు...ప్రతివాది

To
పిడుగు వెంకటేశ్వరరెడ్డి, తండ్రి వెంకటరామిరెడ్డి,
ఆర్టీసీ ఎంప్లాయ్ మరియు రియల్ ఎస్టేట్ బిజినెస్,
నివాసం : నాంచారెడ్డిపాలెం, సంతనూతలపాడు
మండలం ప్రకాశం జిల్లా అనువారికి

మీపై వాది దావా పరిహారములు రాబట్టుకొనుటకు పై నెంబరు న దావా చేయగా మీకు నోటిసు నిమిత్తం వాయిదా తేదీ : 22-12-2023 న ఉదయం గం 10:30కి ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపు కొనని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మా నించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 12.12.2023 ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
అడ్వకేట్స్, సీతారాంపురం,
ఒంగోలు

నోటీసు

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు
IA No : 352/2023
OS No :551/2023

Between
కంది రవిశంకర్ ... పిటిషనర్/వాది
వర్సెస్
గరికముక్కల విజయచంద్ర కుమార్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్ /ప్రతివాదులు

To
R1)గరికముక్కల విజయ చంద్రకుమార్
తండ్రి వెంకటేశ్వర్లు,
నివాసం : త్రోవగుంట గ్రామం, ఒంగోలు మండలం ప్రకాశం జిల్లా
R2)గరిక ముక్కల ప్రత్యూష
తండ్రి విజయచంద్ర కుమార్
నివాసం : త్రోవగుంట గ్రామం ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా

పై పిటిషన్ పిటిషనర్ మీపై 04-12-2013 తేదీన చేసిన రివో కేషన్ పత్రము రద్దు పరచమని మరియు పర్మినెంట్ ఇంజక్షన్ మరియు IA NO: 352/2023 టెంపరరీ ఇంజక్షన్ కొరకు మీపై పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 30-01-2024 కి వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్
మామిడాల మనోహర్
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు,ప్రకాశంజిల్లా

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 381/2023
ఇన్
OS No : 45/2023

మోపూరి శ్రీనివాసరెడ్డి ...వాది/పిటిషనర్
వర్సెస్
పిడుగు వెంకటేశ్వర రెడ్డిఏ వెంకటేశ్వర్లు
... ప్రతివాది/రెస్పాండెంట్

To
పిడుగు వెంకటేశ్వర రెడ్డి
తండ్రి వెంకటరామిరెడ్డి,
ఆర్టీసీ ఎంప్లాయ్ మరియు రియల్ ఎస్టేట్ బిజినెస్,
నివాసం నాంచారెడ్డిపాలెం సంతనూతలపాడు
మండలం ప్రకాశం జిల్లా, అనువారికి

మీ పైన పైనంబర్‌న పిటిషనర్ దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి మీ తాలూకు ఆస్తులను జప్తు చేయించమని కోరుచూ పై నెంబర్ న పిటిషన్ దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేదీ22.12.2023 న ఉదయం గం 10:30 కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 12.12.2023 ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
అడ్వకేట్స్,సీతారాంపురం
ఒంగోలు

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 117 OF 2021.

M/s. Kapil Chits (Telangana) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, M.Padmavathi
W/o. Venkateswara Rao, Age: 45 Years, Occ: Foreman Of above,
...DISPUTANT VERSUS
Mr.Palaparthi Ravi Kumar, & 5 Others
To
Opponent No.1. Palaparthi Ravi Kumar, S/O. Kotaiah, Age: 35 years, OCC: Commission Agent & Agriculture at Kothapatnam, R/O.H.No.2-16, Grama Savad Near Rice Mill, Alluru Village, Kothapatnam Mandal, Prakasham District.
Opponent No.2. Arimanda Shiva Rama Krishna Reddy, S/O. Sambi Reddy, Age: 50 years, OCC: Prop:Sri Gayathri apparels at Hyderabad, R/O. H.No.14-91, RN Reddy Nagar, Hanumanagar, Road No.143, Meerpet Hyderabad R.R.District.
Opponent No.4. Rani Srinivasa Rao, S/O. Suryanarayana Murthy, Age: 51 Years, OCC: M/S Sri Industries Jeedimetla- Quthubullapur, Hyderabad, R/O.H.No.13-1/2/F-102, F.No.102, 1st Floor, Niharika Apartment, Saipuri Colony, Malkajigiri- Medchal District.
Opponent No.5. Palaparthi Raghu Babu, S/O. Kotaiah, Age: 48 Years, OCC: Conductor- Jeedimetla Depo,Hyderabad R/O.H.No.10-80, Srinivasa Colony, Ramachandrapuram Near Govt.Hospital, Medak District.
Opponent No.6. Shaik Jani Begam, D/O. Mahaboob, Age: 49 Years, OCC: Prop: Femina Beauty and Spa at Anandabag,R/o H.No.26-141/1/104, Plot No.4, 3rd Floor, Arpanna Appartments, Sharad Nagar, Anandbagh, Malkajgiri- Medchal District.
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.18,30,579=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 09-01-2024 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, BAPATLA.
I.A203/2023,
I.A.204/2023,
I.A.205/2023.
In
O.S.62/2015.

Between:
Narendra Durga,w/o. Srinivasa Rao,
R/o Raipet, Bapatla ....petitioner/plaintiff..
(V/s)
1) Meesala Sarojini W/o (Died) (D1).
2) challa Srinivasa Rao ,
S/o, VenkateswaraRao,R/o
Dr. No: 25-10-28,1st line,
Srinivasaraopet. Guntur (Dt)
3)MeesalaVenkateswara Rao, S/o.
Appa Rao Loco pilot (Train Driver) R/o.
Near Indira Gandhi statue, Railpet.
BapatlaTown. 4)Meesala Manasika @
Nirmala. D/o Appar ao, R/o. Kukat Pally.
Hyderabad, Telangana state.
5)Meesala Nagamani, D/o Appa Rao,
R/o. Kukat Pally, Hyderabad, Telangana
state .....Respondents.

ఈ నెంబరు దావాలో మొదటి ప్రతివాది అయిన మీసాల సరోజిని గారు మరణించి యున్నారు. వారి తాలూకు వారసులను దావాలో చేర్చమని I.A.203/2023,సెక్షన్ 5 పిటీషన్, మరియు I.A. 204 /2023. Abatement set asideచేయమని మరియు I.A. 205/ 2023. L.R-S-petition దాఖలు చేసుకునియున్నారు. రెస్పాండెంట్స్ 3 to5లకు Notice నిమిత్తం.ది: 19-12-2023 నకు వాయిదా అయియున్నది. ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగ గాని. లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను Expartee చేసిపరోక్షముగ తీర్మానించబడును.

19-12-2023.

పిటీషనరు తరపు న్యాయవాది.
I. BALA KRISHNA.
ADVOCATE, BAPATLA.
Cell: 8639081383.

CHANGE OF NAME

I, CHALUVADI ARUNA
W/o.CHALUVADI RAMANJANEYULU(Old Name)
Resident of 45-1-42A, Upstair,Old Jayalakshmi Hall Street,
Ranguthota,Ongole,Prakasam Dist, Andhra Pradesh,
I have changed my name from
CHALUVADI ARUNA to
CHALUVADI ARUNA KUMARI
W/o.CHALUVADI RAMANJANEYULU(New Name)
Hence forth i will be know as
CHALUVADI ARUNA KUMARI
will be applicable for all Purpose

CHANGE OF NAME

I, **POKURI SEKHAR** (Old Name),
S/o. (Late) **SATYANARAYANA**, resident at
D.No.7-5-32, Inabathinavari Street, OPP:
Gayathri Mandir, M.M. Donka, Ongole,
Prakasam District- A.P.,
Have changed my name from
POKURI SEKHAR, (Old Name) to
POKURI VIJAYA SEKHAR (New Name)
For all further purpose vide affidavit was
before public notary dated 15-12-2023.

రెండు వాహనాలు ఢీకొని ఒకరు మృతి

- ఇద్దరికి గాయాలు
- బొలెరో వాహనం దగ్ధం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

లారీ, బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం పరిధిలోని నికరంపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 544-డి పై శనివారం ఉదయం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం విజయవాడ నుంచి అనంతపురానికి చెప్పుల లోడుతో బొలెరో వాహనం, కర్నూలు నుంచి కలకత్తాకు ఉల్లిపాయ లోడుతో లారీ బయలుదేరాయి. ఈ క్రమంలో మంచు కురుస్తున్న కారణంగా దారి సరిగా కనిపించక ఈ రెండు వాహనాలూ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ సెంథిల్ కుమార్(40) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. రెండు వాహనాలు వేగంగా ఢీకొనడంతో

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మంటలు చెలరేగాయి. దీంతో బొలెరో వాహనంలో ఉన్న చెప్పుల లోడు మొత్తం అగ్నికి ఆహుతి అయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనం ద్వారా మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. ఘటన గురించి మార్కాపురం గ్రామీణ పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో హుటాహుటిన మార్కాపురం డీఎస్పీ జి వీర రాఘవరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, శిక్షణ డిఎస్పి షేక్ షహబాష్ అహ్మద్, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎంకటేశ్వర నాయక్ తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అరగంట పాటు శ్రమించిన పోలీసులు, జాతీయ రహదారి సిబ్బంది ఎట్టకేలకు లారీ డ్రైవర్ సెంథిల్ కుమార్ మృతదేహాన్ని బయటకు తీశారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ ఎం వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని నారపురెడ్డిపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో కోడిపందేల స్థావరంపై పోలీసులు శనివారం ఉదయం దాడి చేశారు. స్థానిక ఎస్ఐ ఎం సైదుబాబు తెలిపిన వివరాల మేరకు.. నారపురెడ్డిపల్లి గ్రామ పొలాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో తెల్లవారు యామున మారువేషాలతో కాపుకాశారు. కోడిపందాలు నిర్వహిస్తున్న మార్కాపురానికి చెందిన ఐదుగురిని, పొదిలికి చెందిన ఒకరిని పట్టుకొని వారి వద్ద ఉన్న రూ.1,22,400 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్శి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. కోడిపందేల నిర్వాహణపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి భవిష్యత్తులో జరగకుండా చర్యలు చేపడతామని అన్నారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా కోడిపందేలు, పేకాట ఆడుతుంటే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఎస్ఐ కోరారు.

చెరువులో పడి యువకుడు మృతి

నాగులపాలెం ఎస్సీ కాలనీలో విషాదం

ప్రజాశక్తి-పర్చూరు

చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగులపాలెంలో చోటు చేసుకుంది. స్థానిక నెహ్రూ కాలనీకి చెందిన యువకుడు బేతా సుదర్శనరావు(18) మూడు రోజుల క్రితం ప్రార్థనకు వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. ఆ రోజు నుండి తన కుమారుడు కనబడటం లేదని తల్లి కొటేశ్వరమ్మ ఈనెల 14న స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అతని కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఉదయం చెరువు వద్దకు వెళ్లిన కొందరు స్థానికులకు సుదర్శన్‌రావు శవం నీళ్లపై తేలుతూ కనబడింది. దీంతో వారు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చెరువు వద్దకు చేరుకున్న తల్లి కొటేశ్వరమ్మ తన పెద్ద కుమారుని మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రవి శంకర్‌రెడ్డి హుటాహుటిన తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని పంచాయతీ సిబ్బంది సహకారంతో బయటికి తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. చెరువుని లోతుగా త్రవ్వటం వలనే ఈ ఘోరం జరిగిందని పలువురు కాలనీ వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

18న ఆరోగ్యశ్రీపై అవగాహన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాసమూర్తి శనివారం తెలిపారు. వీక్షించేందుకు ఎంపిపి మూరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మండల స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించాలని ఎంపిడిఓ శ్రీనివాస్‌మూర్తి తెలిపారు.

సిమెంటు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ నాలుగో వార్డులో సిమెంటు రహదారుల నిర్మాణానికి ఆ వార్డు కౌన్సిలర్, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ శనివారం శంకుస్థాపన చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధుల్లో రూ.10 లక్షల వ్యయంతో సిమెంటు రహదారులు నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ గొలమారి వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కనిగిరి

నిరాదరణకు గురైన వితంతువులు వద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండి వారికి తమవంతు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనకుందని కనిగిరి ఆర్డిఓ పి జాన్ ఇర్విన్ అన్నారు. శనివారం కనిగిరి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి సుధీర్‌బాబు అధ్యక్షతన కనిగిరి పట్టణంలోని కనిగిరి చుట్టుపక్కల ప్రాంతంలోని నిరుపేద వద్దులకు వితంతువులకు 500 మందికి రగ్గులు పంపిణీ చేశారు. చలికి వృద్ధులు, వితంతువులు ఇబ్బంది పడకుండా ఉండాలని తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు మోహన్‌రావు, కృపమ్మ జ్ఞాపకార్థం సుధీర్‌బాబు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డిఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ సంపాదనే ధ్యేయంగా వ్యక్తిగత స్వార్థంతో జీవిస్తున్న సమాజంలో నిరుపేదలకు, నిరాశ్రయులకు నేనున్నానని మనోధైర్యం కలిగిస్తున్న సుధీర్ బాబు సేవలు కొనియాడదగినవని అన్నారు. డిఎస్‌పి ఆర్ రామరాజు మాట్లాడుతూ స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు విలువ కట్టలేనివని అన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కనిగిరి, పరిసర ప్రాంతాల్లో నిరాశ్రయులైన వితంతువులకు, వృద్ధులకు ఈ రగ్గుల పంపిణీ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజా హక్కుల వేదిక దూళిపాళ్ల మల్లికార్జునరావు, దళిత హక్కుల వేదిక నాయకులు గోన దానయ్య మాట్లాడుతూ స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాధవరావు, స్నేహ హస్తం సభ్యులు, వాలంటీర్లు మమత, రమణ, పాస్టర్లు రాజు, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయోజనం చేకూర్చారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. వైద్యపరంగా వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మించడం ఈ ప్రాంత ప్రజలకు ఓ వరం అని చెప్పారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వై.పాలెంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని బూత్ నెంబర్ 30 అధ్యక్షులు నక్కా రాములు పరిధిలో శనివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలి మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికి ఏటా రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా రూ.1500, అన్నదాతలకు ఏటా రూ.20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతా వెంకట్రావు గౌడ్, యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ రఫీ, ఆతుకూరి కిష్టయ్య, నక్కా రాములు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పలుపథకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని మండల విద్యాశాఖాధికారి వెంకొరెడ్డి హితవు పలికారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామారావు అధ్యక్షతన శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు, మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యాకానుక, అమ్మఒడి, ఐఎఫ్‌పి ప్యానల్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. ఈ సంవత్సరం 8,9 తరగతులకు సిబిఎస్‌సి విధానం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించి మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ శంకుస్థాపనలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ 'లీలా కృష్ణ అవెన్యూ అపార్ట్‌మెంట్' నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కోసం శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి, వాదంపల్లి సర్పంచ్ పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ జబివుల్లా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు విద్యార్థినుల విశేష ప్రతిభ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల విద్యార్థిని ఎం సాయి రుచిక రాష్ట్రస్థాయి కళ ఉత్సవ పోటీలలో ప్రథమ స్థానాన్ని సంపాదించింది. మరో విద్యార్థిని ఎస్‌కె అర్షియ మోనా యాక్షన్ ప్రదర్శనకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, గైడ్ టీచర్ మాధవీలతను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సంపాదించిన విద్యార్థిని సాయి రుచికను జ్ఞాపిక ప్రశంసాపత్రం అందజేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డివిఈఓ టి ఉషారాణి ఎంపిడిఓ రాఘవేంద్ర జడ్పిటిసి దుంపా రమణమ్మ ఎంపీపీ బి విజయ, ఎంఈఓ వెంకొరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రచార కమిటీ సెక్రటరీగా 'కత్తి'

కత్తి కిషోర్

ప్రజాశక్తి-హనుమంతునిపాడు: వైసిపి కనిగిరి నియోజకవర్గం ప్రచార కమిటీ సెక్రటరీగా హనుమంతునిపాడు ఉపసర్పంచ్ కత్తి కిషోర్ నియమితులయ్యారు. హనుమంతునిపాడు మండలం హనుమంతునిపాడు గ్రామానికి చెందిన కత్తి కిషోర్ వైసిపిలో చురుకుగా ఉంటూ పార్టీ కోసం పని చేసేవాడని అన్నారు. కత్తి కిషోర్ మాట్లాడుతూ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ తనపై ఎంతో నమ్మకంతో కీలక పదవిని అప్పగించినందున పార్టీకి, పార్టీ బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసి పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రచార కమిటీ నియోజకవర్గ సెక్రటరీ కత్తి కిషోర్‌కు హనుమంతునిపాడు ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, కత్తి తిరుపాల్, అజయ్, ఉడుముల రవీంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసిపి యువజన విభాగం జనరల్ సెక్రటరీగా గోడి

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసిపి యువజన విభాగం ప్రకాశం జిల్లా జనరల్ సెక్రటరీగా గోడి వెంకటేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ముఖ్య అనుచరుడు. ఈ సందర్భంగా గోడి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డికి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఎంతో నమ్మకంతో కీలక పదవిని ఇచ్చిందని, పార్టీ బలోపేతానికి, యువజన విభాగం బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శాయశక్తుల కృషి చేస్తానని గోడి వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

బాపట్లలో మోకాళ్లపై నల్లరిబ్బన్లు కళ్లకు కట్టుకుని నిరసన

మార్టూరులో మాట్లాడుతున్న మజుందార్

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్వాడీల ఆగ్రహ జ్వాలలు 5వ రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. సిఎం ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నల్ల రిబ్బన్లు కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్ళపై నిరసన తెలిపారు. యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మెట్టుదిగే వరకు తాము పట్టు వీడేది లేదన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి భోగిరెడ్డి తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరిస్తుందని అన్నారు. తాళాలు పగలగొట్టడం సరైన చర్య కాదని అన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు, ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషి సమ్మెకు మద్దతు ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి నివాళులు అర్పించారు. సమ్మె శిబిరంలో హేమలత, సీత, శేషుకుమారి, గీత, శ్రీలత, వసంత పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్వాడీల సమ్మె ఐదో రోజు శనివారం ఎర్ర చీరలతో నిరసన చేపట్టారు. అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న పోరాటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజిందర్ మద్దతు తెలిపారు. చర్చలకు పిలిచిన ప్రభుత్వం డిమాడ్స్ పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. అగన్వాడి సెంటర్స్‌ను గజదొంగల్లాగా తాళాలు పగలగొడుతున్నారని అన్నారు. అంగనవాడీ సెంటర్లపై వేసే ఒక్క సుత్తి దెబ్బ వైసిపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠంగా మారతాయని తెలిపారు. అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల బదులు డ్వాక్రా మహిళలతో అంగన్‌వాడీ స్కూల్స్ తాళాలు పగలగొట్టిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎస్‌కె సాబ్జి అకాల మరణానికి అంగన్వాడీలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అంగన్వాడి నాయకులు అనిత, హేమ, సరళ, లక్ష్మీకుమారి, అనురాధ, శ్రీదేవి, తులసి, రాజ్యలక్ష్మి, రాజ్యం, జ్యోతి, శ్రీదేవి, కృష్ణ, సునీత, శివ పార్వతి, రంగమ్మ, రమాదేవి, సంధ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కొనసాగించారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు టి కృష్ణమోహన్ మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి జి సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్చూరు : న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శనివారంకు 5వ రోజుకు చేరింది. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో బి చిన్నదాసు, ఎం డేవిడ్, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్వాడిలు సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రభుత్వ వైఖరి వివరిస్తూ బిక్షాటన చేశారు. బెదిరింపు ధోరణి మానుకోవాలని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి మాట్లాడుతూ చిరు ఉద్యోగులైన తమపై అన్ని శాఖల అధికారులను ప్రయోగిస్తూ బెదిరించటం ప్రభుత్వానికి మంచిపద్ధతి కాదని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం దారుణమని అన్నారు. సమ్మెకు న్యాయవాది మనిపల్లి సుబ్బయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు కెవి లక్ష్మణరావు, కె రమేష్, నిర్మలజ్యోతి, డి జ్యోతి, వై మేరీమణి, రజిని, విజయలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : అంగన్‌వాడి సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు అంగన్‌వాడిల నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన దీక్షలో అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ మాట్లాడారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని సమ్మె చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మెను అణిచివేయడానికి అధికారులుతో అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టించి భయభ్రాంతులకు గురి చేయటం దారుణమని అన్నారు. సమస్యలను పరిష్కరించని ప్రభుత్వానికి త్వరలో చలో విజయవాడతో సత్తా చూపుతారని మజుందార్ హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్స్ హెల్పేర్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, రాజేశ్వరి, శాంతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నగరం : అంగన్వాడిలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తహాశీల్దారు కార్యాలయం ముందు ఉడ్చి నిరసన తెలిపారు. సంక్షేమ ప్రభుత్వమైతే మహిళల సమస్యలు పరిష్కరించడంలో ముందుకు రావాలని సమ్మె శిబిరంలో నినాదాలు చేశారు. అంగన్వాడి యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాలపై పోలుగులు, సుత్తులాతో తలుపులు పగలగొట్టడం సిగ్గుచేటని అన్నారు.

చెరుకుపల్లి : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, తహాశీల్దారు కార్యాలయం పరిసరాలలో శుభ్రపరచి నిరసన వ్యక్తం చేశారు.

చీరాల : అంగనవాడి కార్యకర్తలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం సిగ్గుచేటువని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద నిరసన ధర్నా శనివారం ఐదవ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో వేటపాలెం ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రమీల, జీ సుజీవన, బ్యూలా, జ్యోతి, శిరీష, సులోచన పాల్గొన్నారు.

బల్లికురవ : తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు నిరవధిక సమ్మె చేశారు. దీక్షకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యాలయ ఆవరణలో శుభ్రం చేసి నిరసన వ్యక్తం చేశారు.

కొల్లూరు : అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంనగవాడీ యూనియన్ నేతలు ప్రకటించారు. ఉరి తాళ్ళకు వేలాడే రోజులు వచ్చాయని మెడకు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.

నిజాంపట్నం : అంగన్వాడి కార్యకర్తలు రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు ఊడ్చి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరించి అంగన్వాడీలను సమ్మె విరమింపచేయాలని చూస్తుందని అన్నారు. బెదిరింపులకు బెదరకుండా ఐక్యంగా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ శివశంకర్ పాల్గొన్నారు.

నగరం తహశీల్దారు ఆఫీసులో శుభ్రం చేసి నిరసన

రేపల్లెలో బిక్షాటన చేస్తూ అంగన్‌వాడీల నిరసన

ఎందుకు స్వాధీనం చేసుకున్నారు?

ప్రజాశక్తి - వేటపాలెం

సచివాలయ సిబ్బంది స్వాధీనం చేసుకున్న కేంద్రం

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో ఉండటంతో అంగన్వాడి కేంద్రాలను సచివాలయ సిబ్బంది స్వాధీన చేసుకున్నారు. కేంద్రాల తాళాలు పగలగొట్టి నూతన తాళం అమర్చుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా ప్రతినిత్యం చిన్నపల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించేవారు. పదుల సంఖ్యలో సచివాలయ సిబ్బంది ఉన్నప్పటికీ తలుపులు పగులగొట్టి స్వాదీనం చేసుకుని ఎందుకు తెరవడంలేదని ప్రశ్నిస్తున్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని మీసాలవారిపాలెం ఎస్టీ కాలనీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలనీకి చెందిన కోనేటి నాగమ్మ, కోనేటి రాముడు, కొమరగిరి దుర్గాప్రసాద్ పూరిళు దగ్ధమయ్యాయి. ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం టిడిపి మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు ద్వారా శనివారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లుక్కా గుడారం కయ్య, ఆళ్ల పూర్ణ చంద్రరావు, యానాది మహానాడు, మెలికె శ్రీనివాసరావు, కొమరగిరి నాగేశ్వరరావు, చింతల వెంకట సుబ్బయ్య, చెరుకూరి శ్రీనివాసరావు, నున్నా వెంకట్, ఆరేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం

ప్రజాశక్తి - అద్దంకి

పి హనిమిరెడ్డి

సిఎం జగన్మోహన్‌రెడ్డి గెలుపు గుర్రాలకి సీట్లు కేటాయిస్తామని ప్రకటించిన క్రమంలో కొద్ది రోజుల క్రిందట 11చోట్ల అభ్యర్థులను మార్పులు చేశారు. ఈ క్రమంలోనే అద్దంకి నియోజకవర్గానికి పి హనిమిరెడ్డిని ఇన్చార్జిగా ప్రకటించారు. నేడు పి అనిమిరెడ్డి ప్రసన్నాంజనేయ స్వామిని వైవి సుబ్బారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ హెూదాలలో ఉన్న వైసిపీ నాయకులు, వైసిపీ యూత్, పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఎమ్మెల్సీ సాబ్జీకి ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (చుండూరు)

ఎంఎల్‌సి సాబ్జీకి ఘన నివాళి

మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ బాబ్జి మృతి చెందటం పట్ల అంగన్వాడీలు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సాబ్జి సాక్షిగా సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనిగల అగస్టీన్ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో వైద్యశిభిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గుంటూరు రోటరీ క్లబ్ తరుపున మండలంలోని పూసపాడులో ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు తెలిపారు.

పార్టీ కోసం పనిచేసిన వాళ్లకే టిక్కెటివ్వాలి

ప్రజాశక్తి -రేపల్లె

సమావేశంలో జెడ్‌పిటిసి లక్ష్మి భర్త బొర్రా శ్రీనివాసరావు

అనేక కష్టాలను ఎదుర్కొని పార్టీ కోసం పని చేశాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక దాడులు జరిగాయి. టీడీపీ ప్రభుత్వంలో సర్పంచిగా ఉంటే చెక్‌పవర్ తీసేసారు. కష్టాలు ఎదుర్కొని పార్టీని అధికారం లోకి తీసుకు వచ్చామని వైసీపీ నాయకులు, జై గౌడ ఉద్యమ నేత, న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. జెడ్పిటిసీగా కొనసాగుతున్న బొర్రా లక్ష్మీ భర్త బొర్రా శ్రీనివాసరావు బేతపూడిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పెద్దలు అనుసరిస్తున్న నేతల బదిలీలపై మండిపడ్డారు. నియోజకవర్గంలో సామాజిక సమీకరణలు అంటూ అభ్యర్థులను మార్చటాన్ని తప్పుపట్టారు. నిష్పక్షపాతంగా ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు అనుచరులుగా పదేళ్లుగా పార్టీకోసం కష్టపడి పనిచేసిన తాము అధిష్టానానికి గుర్తు రాలేదా అని అన్నారు. మెజారిటీ ప్రజలున్న గౌడ సామాజిక వర్గంలో బలమైన నేతగా గుర్తింపు ఉందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి ఎటువంటి సంబంధం లేని వ్యక్తిని సమన్వయకర్తగా నియమించటం వలన పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుందని హెచ్చరించారు. అధిష్టానం పునపరిశీలన చేసుకుని ప్రజల నుండి వచ్చి నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తికి అవకాశం ఇవ్వాలని కోరారు. మోపిదేవికి సీటు ఇస్తే సహకరిస్తామని, కానీ పక్షంలో దమ్మున్న నాయకుడికి సీటు ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. బయట నుండి వచ్చిన వ్యక్తుల మూటలు మోయాల్సిన అవసరం పార్టీ శ్రేణులకు లేదని స్పష్టం చేశారు. రాజకీయ సమీకరణల సాకుతో సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకుని సీటు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

సమ్మెకు గొట్టిపాటి సంఘీబావం

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్ఎ గొట్టిపాటి రవి మద్దతు

అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ సంఘీభావం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. నా అక్క, నా చెల్లి అంటూ వారికి తోడుగా ఉంటాను అంటూ బూటకపు మాటలతో జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల గౌరవ వేతనాన్ని రూ.4,200 నుంచి రూ.10,500లకు చంద్రబాబు పెంచారని అన్నారు. హెల్పర్ల జీతాన్ని రూ.6వేలకు పెంచారని గుర్తు చేశారు. చంద్రబాబు హాయాంలో 18వేల కొత్త అంగన్ వాడీ కేంద్రాల్ని నిర్మించినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచి ఉద్ధరించినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు.

ప్రజాశక్తి
ఆదివారం 17 డిసెంబరు 2023

అయిదో రోజూ అంగన్‌వాడీల సమ్మె

- పలు పార్టీల సంఘీభావం
- అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు పగులగొట్టడంపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఐదో రోజుకి చేరుకుంది. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సంఘీభావం తెలియజేశారు. తొలుత రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి రియాజ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఒంగోలు ప్రాజెక్ట్ నాయకులు కె పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి కల్పన, యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ, నాయకులు కె ప్రశాంతి, కె జయశ్రీ, సిహెచ్ జ్యోతి, శ్రీదేవి, సంధ్యారాణి, పద్మ, శేషమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: అంగన్‌వాడీ కేంద్రం తాళాలు సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు పగలగొట్టారని శింగరాయకొండ పోలీస్ స్టేషన్లో అంగన్‌వాడీలు శనివారం ఫిర్యాదు చేశారు. సిఐటియు నాయకులు టంగుటూరి రాము ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చారు. సచివాలయ సిబ్బందికి తాళాలు పగలగొట్టే హక్కు ఎవరిచ్చారో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐ మహబూబ్ బాషాకు విన్నవించారు. కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి, షేక్ కరిమున్నిసా, మండలంలోని 10 గ్రామ పంచాయతీల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కనిగిరి: సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమం శనివారం 5వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీల నిరసన కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సంఘీభావం తెలియజేసింది. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్కే ఖాదర్‌వలి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సిహెచ్ ప్రసాద్, చార్లెస్, మార్క్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: రాష్ట్రంలో అంగన్ వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కార్మికవర్గ ప్రయోజనాలు కాపడటంలో ఎంతో కృషి చేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయన ఆశయాల సాధనకు పోరాడతామన్నారు. ప్రభుత్వం ఇదే మొండి వైఖరితో ఉంటే రాజకీయంగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ అన్నారు. కేంద్రాలను తాళాలు పగులగొట్టిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండలం కార్యదర్శి బి కోటేశ్వరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం శోభారాణి నాయకులు యస్. శారద, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడిలో..

మండల కేంద్రమైన మర్రిపూడి పోలీస్ స్టేషన్లో తమ కేంద్రాలను తాళాలు పగలగొట్టిన వారిపైన చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు ఎం రమేష్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఆయాలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలులో అంగన్‌వాడీ దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న షేక్ రియాజ్

యర్రగొండపాలెం: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తాము సమ్మె చేస్తుండగా తమ అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను అక్రమంగా పగలగొట్టి స్టాక్ స్వాధీనం చేసుకున్నవారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌ఛార్జి ఎస్ఐ శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలను ఉద్దేశించి ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గర్నెపూడి వినయ్, చేదూరి సుబ్బయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు డికెఎం రఫి, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు ఎ నాగమల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, పి సుభాషిణి, సిహెచ్ సునీత, అరుణ, కే జయమ్మ, ఏ నాగరాజుకుమారి, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలతో ఉద్యమాలను ఆపలేరు

టిడిపి ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్ కుమార్

మద్దిపాడు: దౌర్జన్యాలు, బెదిరింపులతో అంగన్‌వాడీల ఉద్యమాన్ని ఆపలేరని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఐదో రోజుకు చేరుకోగా సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను మాత్రమే అడుగుతున్నారని, అవి కూడా చేసే పరిస్థితులలో వైసిపి ప్రభుత్వం లేదని మండిపడ్డారు. అంగన్‌వాడీ సెంటర్ తాళాలను పగలగొట్టి భయానక వాతావరణం సృష్టించేందుకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వస్తేనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు షేక్ మాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి 100 శాతం హామీలు నెరవేర్చామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఆచరణలో మాత్రం విఫలమయ్యారన్నారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము జగన్ మోహన్‌రెడ్డికి లేదన్నారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు), మహిళా సంఘం నాయకురాలు పద్మ మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సమ్మెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శులు బంక సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, జనసేన నాయకులు నున్న బాలసుబ్రమణ్యం, ప్రాజెక్టు అధ్యక్షురాలు జయప్రద, రజిని, రాధ, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వెలిగండ్ల: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె అయిదో రోజు శనివారం వెలిగండ్ల అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగింది. ముందుగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మరణానికి సంతాపంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకురాలు బాలగురవమ్మ, సాబ్జీకి పూలదండ వేసి సంతాపం తెలిపారు. యుటిఎఫ్ సీనియర్ నాయకుడు,

శింగరాయకొండలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అంగన్‌వాడీలు

జిల్లా జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ ఒంటిపెంట మాలకొండరెడ్డి హాజరై మాట్లాడుతూ షేక్ సాబ్జి విద్యార్థి ఉద్యమం నుంచి కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు, ముందుండి నడిపించిన వ్యక్తి అని, వారు అకాల మరణానికి కార్మిక లోకానికి తీరని లోటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యల మీద మూడు దఫాలుగా చర్చలు జరిపి విఫలం చేసిందన్నారు. ప్రభుత్వం చర్చలు జరిపి త్వరలో పరిష్కరించాలని లేకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. అనంతరం సమ్మె శిబిరం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి అంగన్‌వాడీ సెంటర్ల తలుపు తాళాలు పగలగొట్టి, వస్తువులు రికార్డులు తారుమారు చేసినవారిని శిక్షించాలని కోరుతూ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో హెూంగార్డు కరిముల్లాకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సోము వెంకటశ్రీలక్ష్మి, గొర్రెముచ్చు సలోమి, రెడ్డమ్మ, తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, పాపబత్తిన ఆదిలక్ష్మి, మరియమ్మ, అరుణ, అనిశెట్టి నారాయణమ్మ, సత్యవతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అంగన్‌వాడీలకు వేతనం రూ.26 వేలు ఇచ్చి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్సర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం ఐదో రోజుకు చేరింది. నటరాజ్ సెంటర్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించారు. తాళాలు పగలగొట్టి స్టాక్ స్వాధీనం చేసుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారు వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, అంగన్‌వాడీ నాయకురాళ్లు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: ఎన్ని నిర్బంధాలు విధించినా, తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలు స్వాధీనం చేసుకున్న ఏమాత్రం బెదేరిది లేదంటూ అంగన్‌వాడీలు అయిదో రోజైన శనివారం నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటరులో సమ్మెను కొనసాగించారు. అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు మద్దతూ తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి శ్రీకాంత్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మారెడ్డి వెంకటసుబ్బమ్మ, ఈపూరి జయరాణి, మాలంపాటి ప్రమీల, కాకర్ల భవాని, రజని, కళ్యాణి, మస్తానమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: అంగన్‌వాడీల సమ్మెను పరిష్కరించాలని, అధికారులను అడ్డం పెట్టుకొని అంగన్వాడి కేంద్రాలను సచివాలయ సిబ్బందికి బలవంతంగా అప్పజెప్పడం రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గ పాలనకు నిదర్శనమని సిఐటియు జిల్లా నాయకులు తోట తిరుపతిరావు అన్నారు. అంగన్వాడి వర్కర్స్ సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడారు. సిఐటియు కంభం కన్వీనర్ ఎస్కే అన్వర్, అంగన్వాడి వర్కర్స్ రాజేశ్వరి, సరళ, శారద ఆదిలక్ష్మి, శ్రీదేవి, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరు అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరింది. శనివారం సమ్మె శిబిరం నుంచి గిద్దలూరు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేసి, ఈ నెల 14వ తేదీన అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐ దేవప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం అంగన్వాడీ యూనియన్ నాయకులు డి స్వర్ణ, ఏ మున్నా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన కేబిఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

క్రీడా పోటీలలో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-సిఎస్ పురం

తిరుపతిలోని ఎస్‌వి వ్యవసాయ కళాశాల వేదికగా ఎన్‌జి రంగా వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలో బాలికల విభాగంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండో విడత అంతర కళాశాలల క్రీడా పోటీలలో సీఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపించి అత్యధిక బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి వచ్చిన జిల్లా ఏఎస్పీ జె కులశేఖర్, ప్రాంతీయ వ్యవసాయ ఏడి డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి కలిసి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న కె కృపా షార్ట్‌పుట్‌లో మొదటి బహుమతి, లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి, షటిల్‌లో మొదటి బహుమతి, హైజంప్‌లో ఏ వెన్నెల ద్వితీయ బహుమతి, అదేవిధంగా 400 మీటర్స్ రన్నింగ్‌లో ద్వితీయ బహుమతి బి సంకీర్తన, తృతీయ బహుమతి ఎ వెన్నెల, బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పోటీలలో రాణించి బహుమతులు గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, ఛైర్మన్ కెవి ప్రకాశ్‌రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డీన్ నున్నా త్రిమూర్తులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ బండారు రవీంద్రబాబు, బి మౌనిక, విద్యార్థి వ్యవహారాల ఇన్‌ఛార్జి డాక్టర్ కుమీర తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో గతంలో నిర్మించిన ఛిద్రమైన రహదారిపై నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డితో పాటుకంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్ జూపల్లి ఏడుకొండలు, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి చెంచు సుబ్బారావు, కంకణాల రమేష్, యక్కలి శేషగిరిరావు, ఏజిపి ధర్నాసి రామారావు, రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రావణి వెంకటేశ్వర్లు, కొండ్రగుంట సుబ్బారావు, పులగొర్ల శ్రీనివాసులు, గూడూరి వినోద్‌కుమార్, షేక్ రబ్బాని, ఎంపి రమణ కిషోర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేమూరుకు 'వరికూటి' పయనం

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అధిష్టానం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వేమూరుకు శనివారం పయనమయ్యారు. శనివారం స్థానిక కొండపి రోడ్డులోని వైసీపీ కార్యాలయం లో వరికూటి అశోక్‌బాబు జన్మదిన కార్యక్రమాన్ని నాయకు లు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు వేమూరుకు బయలుదేరే సమయాన్ని శనివారం ఉదయం 11.14 గంటలుగా నిర్ణయించారు. శనివారం ఉదయమే టంగుటూరు వైసిపి కార్యాలయానికి నియోజకవర్గంలోని 6 మండలాల వైసీపీ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. ఈ సందర్భంగా అశోక్‌బాబు తొలుత పార్టీ కార్యాలయం నుంచి నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి బొమ్మల సెంటర్లోని వైఎస్సార్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో వైసిపి సమన్వయకర్తగా అశోక్‌బాబు వేమూరుకు బయలుదేరగా నియోజకవర్గ వైసిపి నాయకులు ఆయనను అనుసరిస్తూ ముందుకు సాగారు. వైసిపి నాయకులు చింతపల్లి హరిబాబు, టంగుటూరు మండల వైసిపి అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, పుట్టా వెంకట్రావు, మొలకలపల్లి సీతారామ య్య, మన్నం వెంకయ్య, సామంతుల రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిడపర్తి పేరిరెడ్డి

పిల్లల్ని సంరక్షించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

తల్లిదండ్రులు మీ పిల్లల్ని ఇంటి దగ్గర కూడా పరిరక్షించడంలో జాగ్రత్తలు తీసుకోవాల ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ బార్లపూడి ప్రభాకరరావు, హెచ్ఎం పేరిరెడ్డి మాట్లాడారు. సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులకు ప్రతిరోజు ఇచ్చే హోంవర్క్ ఇంటి దగ్గర తల్లిదండ్రులు పరిశీలించ చాలని అన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం పర్యవేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో పర్వతనేని పావని, భవనం శివలీల, పెండ్యాల పావని, బండారు అనిల్ కుమార్, అంబటి సురేష్, వసంత రఘుబాబు, సిహెచ్ శ్రీవిద్య లక్ష్మి, పెండ్యాల రాధిక, గోబిదేశి ఆదినారాయణ, వరికొల్లు బ్రహ్మయ్య, గోరంట్ల సంధ్యారాణి, అంబటి అపర్ణ, కంబాలపాటి నరసయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు

గ్రేస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

కొల్లూరు మండలం తడికలపూడి గ్రామానికి చెందిన బర్రె రాజారావు ఇటీవల తుపాన్ కారణంగా మరణించారు. మృతి సమాచారం తెలుసుకున్న పల్లికోన గ్రామానికి చెందిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు స్పందించారు. మృదుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, గృహ నిర్మాణాలు వంటి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

కుళ్లిపోయిన పొగ మొక్కలు పరిశీలిస్తున్న అక్కయ్యచౌదరి

రైతన్నల వెన్నువిరిచిన తుపాన్

ప్రజాశక్తి - కారంచేడు

తుపాను వల్ల పంట నష్టపోయిన రైతన్నలందరినీ ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అకయ్య చౌదరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులతో కలిసి కారంచేడు ప్రాంతంలో మునిగిపోయిన పొలాలను శనివారం పరిశీలించారు. వరికి ఎకరాకు రూ.25వేలు, పొగాకు రూ.30వేలు, మిరపకి రూ.90వేలు చెల్లించాలని అన్నారు. కౌలు రైతు కార్డులు లేని వారికి కూడా ఎకౌంటుల్లో తక్షణ సహాయం చేయాలని కోరారు. రైతులు తీవ్ర మనోవేదనతో ఉన్నారని ప్రభుత్వం మీనమేషాలు లెక్కబెట్టకుండా తిరిగి పంట వేసుకోవడానికి 90శాతం రాయితీతో విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. వరద ఉధృతికి కట్టలు తెగి పొలాల్లో మట్టి మేట పడిన చోట వాటిని తొలగించుకోవడానికి కూడా నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో కారంచేడు గ్రామ టిడిపి అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, కొల్లా భాస్కరరావు, పాతూరి శివరాం, బోడావుల శివ, యార్లగడ్డ సాయికృష్ణ, యార్లగడ్డ ఉదయ్ భాస్కర్, జాలయ్య పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మెపై వాగ్వివాదం

మండల సర్వసభ్య సమావేశంలో వాదనలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో జరిగిన పనులను వివరించారు. అధికార పార్టీకి చెందిన కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం ప్రతిపక్ష పాత్ర పోషించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు అందటం లేదని అన్నారు. డ్వాక్రా యానిమేటర్లు రుణాలు అందించే సమయంలో గ్రూపు సభ్యుల నుండి అధిక మొత్తంలో సొమ్ము వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తుంటే అంగన్వాడీలు కావాలనే ప్రభుత్వంపై ఆరోపణ చేస్తూ సమ్మె చేపట్టారని వ్యాఖ్యానించారు. దీనికి సిడిపిఓ విజయలక్ష్మి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు జి సుధాకర్ సమావేశం మందిరానికి విచ్చేసి అంగన్వాడీలు న్యాయమైన కోరిక అడుగుతూ చేస్తున్న సమ్మె రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వంతో తేల్చుకుంటారని అన్నారు. ప్రభుత్వ పట్ల అంతగా ప్రేమ ఉంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, కేంద్రాలు తెరిపించాలని సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించాలని సుధాకర్ సూచించారు. ఇరువురి మధ్య వాగ్వివాదం పెరిగింది. సమావేశానికి సంబంధం లేని వ్యక్తులు లోపలికి రాకూడదని ఎంపీపీ లలిత కుమారి సూచించారు. సభ్యులు కాని వారు ఎందుకు కూర్చున్నారని సిఐటియు నాయకులు సుధాకర్ ఎదురు ప్రశ్నించారు. సభ నియమావళి ప్రకారం సభ్యులు మాత్రమే ఇక్కడ ఉండాలని, మిగతావారు ఎవరు ఉండటానికి వీలులేదని, కూర్చున్న వారిని కూడా బయటికి పంపించండి అంటూ హెచ్చరించారు. దీంతో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇరువురిని సమన్వయపర్చడంతో వివాదం సద్దుమణిగింది. మండలానికి మంజూరైన 26,800 డస్ట్ బిన్లను పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, ఈఓ పీఆర్డీ ఉషారాణి, ఎఒ శైలజ, ఎంపీటీసీలు మురుగుడు శ్రీనివాసరావు, దున్న తిరుపతి బాబు, మల్లోలు సుధారాణి, రావు రాజేశ్వరి పాల్గొన్నారు.

డస్ట్బిన్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి లలితకుమారి

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చప్పిడి వీరయ్య సౌజన్యంతో శ్రీ సాధన జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మోటివేషన్, పర్సనాలిటీ డెవలప్మెంట్పై ప్రముఖ వ్యక్తులచే అతిథి ఉపన్యాసం శనివారం ఏర్పాటు చేశారు. డాక్టర్ యలగాల హనుమంతరావు, పూర్వ అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్తు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంపైనే గురి ఉంచి, చెడు ఆకర్షణలకు లోను కాకుండా, ఇష్టపడి, కష్టపడాలని, తల్లి తండ్రులకు, సమాజానికి మంచిపేరు తేవాలని పేర్కొన్నారు. విద్యార్థి లక్ష్యం చదువే కావాలని అన్నారు. సాధన సమకూర్చనిది ఏదీ లేదని అన్నారు. అందువలన విద్యార్థులు బాగా సాధన చేసి లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు, కార్యదర్శి చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, పిఎల్వి నరసింహారావు, నర్రా శ్రీలక్ష్మీ, తమ్మన శ్రీనివాసరావు, కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్ వెంకటరావు పాల్గొన్నారు.

సమావేశంలో డాక్టర్ హనుమంతరావు

ముగియనున్న పంటల నమోదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

నియోజకవర్గ కేంద్రమైన వేమూరు మండలంలో ఇప్పటి వరకు 10,500 ఎకరాలు పంట నమోదు చేపట్టినట్లు ఎఓ సిహెచ్ సునీత తెలిపారు. వేమూరు మండలం చంపాడు గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె శనివారం పరిశీలించారు. 18నుండి 22వరకు నమోదు జాబితాలను ఆర్బికెల్లో ప్రదర్శన చేస్తామని అన్నారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలిపి, నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.

పంగులూరు : తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మిర్చి, శనగ పంటలను తహశీల్దారు పద్మావతి, ఎఓ సుబ్బారెడ్డి శనివారం ఆరికట్లవారిపాలెంలో పంటలను పరిశీలించారు. గ్రామంలో 120ఎకరాల్లో మిర్చి సాగు చేశారని, తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నట్లు తెలిపారు. శనగ పంట వర్షానికి బాగా దెబ్బతిని, వర్షానికి మొక్కలు మునిగిపోయి విరిగిపోయాయని తెలిపారు. 30శాతానికి మించి నష్టం జరిగిందని తెలిపారు. మళ్ళీ శనగ సాగు చేసుకునే వారు సబ్సిడీ ధరపై శనగ విత్తనాలను ఆర్బికెల్లో కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వయంపు సురేష్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులు శేషయ్య మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పోలేరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు వేములపల్లి శేషయ్య(84) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. శేషయ్య కుమారుడు సత్యనారాయణ టిడిపి క్రియాశీలక నాయకునిగా ఉన్నారు. శేషయ్య మృతి సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆయన మృత దేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట టిడిపి నాయకులు పరుచూరి రమేష్ ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

అర్హులైన యువత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె దాసు కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వ్యవస్థీకత ఓటర్ విద్య, ఎలక్టో రల్ భాగస్వామ్యం క్రింద ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఓటర్ విద్యపై అవగాహన కల్పించారు. గ్రామీణ యువత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

పశుఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో పశుపోషకులను ప్రోత్సహిస్తూ పశువిజ్ఞాన బడి నిర్వహించారు. పశుజాతిని కాపాడేందుకు శనివారం మండలంలోని కనపర్తిలో అమ్మనబ్రోలు పశువైద్యశాల ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శను పశుసంవర్ధకశాఖ జెడిఎ కె బేబిరాణి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రాజాతి పశువుల అభివృద్ధికి పశుసంవర్ధకశాఖ ప్రోత్సాహం కల్పిస్తుందన్నారు. పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం 25 లేగదూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. మెరుగైన దూడలకు మొదటి బహుమతిగా మౌలాలి దూడకు అందచేశారు. రెండవ బహుమతి మర్రుబ్రోలు వెంకటరెడ్డి దూడకు, మూడవ బహుమతి జాష్టి శివయ్య దూడకు అందచేసారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి షేక్ కాలేషా, నాగులుప్పలపాడు పశువైద్యశాల ఏడి నాగభూషణం, అమ్మనబ్రోలు పశువైద్యాధికారిణి జి వెంకటసురేఖ, గోపాలమిత్రులు రంగనాథ్, పోతురాజు, సురేష్ పాల్గొన్నారు.

'డయ్యర్ను హతమార్చే సీన్ ఇక్కడే!'

ప్రజాశక్తి - రేపల్లె

1919ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ లో 379మంది భారతీయులను కాల్చి చంపిన బ్రిటీష్ అధికారి జనరల్ డయ్యర్ను సర్దార్ ఉద్దాంసింగ్ హతమార్చే సన్నివేశాన్ని రేపల్లెలో చిత్రీకరిస్తున్నట్లుగా సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. తాను ప్రస్తుతం చిత్రీకరిస్తున్న బాబూజీ సినిమాలో స్వాతంత్ర సంగ్రామం నేపథ్యం ఉండటంతో ఆయా సన్నివేశాల చిత్రీకరణకు లొకేషన్ల ఎంపికపై శనివారం ఆయన రేపల్లె, పెనుమూడి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సన్నివేశం కోసం రేపల్లె బయోవ గరల్స్ హైస్కూల్లోని బ్రిటీష్ కాలం నాటి పురాతన భవనాలను ఎంపిక చేశామని అన్నారు. భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ పిలుపు మేరకు సర్దార్ ఉద్దాంసింగ్ ఏళ్ళతరబడి నీటి మార్గంలో ప్రయాణం చేసి ఎట్టకేలకు 1940మార్చ్ 13న లండన్లో ఒక సమావేశానికి జనరల్ డయ్యర్ వస్తుంటే తనచేతిలోని పుస్తకంలో దాచుకున్న తుపాకీతో సర్దార్ ఉద్ధం సింగ్ కాల్చి చంపి ప్రతీకారం తీర్చుకునే సన్నివేశాలన్నీ నిజాంపట్నం సముద్రం, పెనుమూడి లొకేషన్లలో చిత్రీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దర్శకుడు దిలీప్ రాజా స్వయంగా పెనుమూడి కృష్ణానది తీర ప్రాంతాలను మరపడవలపై ప్రయాణించి తన బృందంతో పరిశీలించారు. ఉత్తర ప్రదేశ్ నటుడు అమీర్ ఛోద్రి, మిలటరీ ప్రసాద్, కెమెరామెన్ వంశీ ఆయన వెంట ఉన్నారు.

సినీ దర్శకులు దిలీప్ రాజా

బట్టలు పంపిణీ చేస్తున్న ప్రజావేదిక గుమ్మడి ఏసురత్నం

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

క్రిస్మస్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ప్రజా వేదిక, ఐక్య క్రిస్టియన్ జేఏసీ వ్యవస్థాపకులు గుమ్మడి యేసు రత్నం అన్నారు. మండలంలోని జబ్బర్ కాలనీలోని షాలేము ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. పాస్టర్ ఎనిబేర్ ఆరోగ్యం ప్రార్థన చేయించారు. కార్యక్రమంలో తెల్ల భాగ్యమ్మ, లూధిఅమ్మ, విజయమ్మ పాల్గొన్నారు.

ముగిసిన అటల్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్

ప్రజాశక్తి - వేటపాలెం

ఎఐసిటిఇ సహకారంతో డిసెంబర్ 11నుండి 16వరకు అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసినట్లు సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. శిక్షణ నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. పవర్ కన్వర్టర్స్ అండ్ కంట్రోల్ టెక్నిక్స్ ఇన్ మైక్రో గ్రిడ్స్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు హెచ్ఓడి ఎస్విడి అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ జడ్ ఆటోమోటివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి డాక్టర్ ఎస్ఎల్వి శరణ్ కుమార్, తులసి నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు డొమెస్టిక్ డేటాఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు 10వ తరగతి, ఆపైన చదివిన 15ఏళ్ళు నిండిన యువతీ, యువకులకు మూడు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ తమ్మాజీరావు తెలిపారు. పూర్తి వివరాలకు జి గోపీనాథ్ కు 954297087 ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.

పర్చూరు : నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్చూరు బివిఆర్ అండ్ టిపి జూనియర్ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తమ్మాజీరావు తెలిపారు. వివరాలకు పి వినోద్ కుమార్ను 6302764962 సంప్రదించాలని కోరారు.

కార్యకర్తలను గుర్తుపెట్టుకొని పనిచేస్తా

ప్రజాశక్తి - వేమూరు

వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా నియమితులైన వరికూటి అశోక్ బాబును స్థానిక మార్కెట్ యార్డులో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధుల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు ఎవరు ఎక్కడ పోటీ చేసినా పార్టీకి అనుగుణంగా పనిచేయాల్సి ఉందని అన్నారు. తనకు కొత్త అయినప్పటికీ త్వరలోనే అందరితో మమేకం అవుతానని అన్నారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే వారిని గుర్తుంచుకొని తగిన విధంగా వ్యవహరిస్తానని పరోక్షంగా హెచ్చరించారు. ఈపాటికే తనపై రకరకాలుగా మాట్లాడుకుంటున్నట్లు సమాచారం వచ్చిందని అన్నారు. లాంటివి ఏమీ తాను పట్టించుకోనని అన్నారు. తనకు కొండేపిలో కూడా అధిక శాతం కార్యకర్తల ఫాలోయింగ్ ఉందని అన్నారు. చెల్లే నోటు ఎక్కడైనా చెల్లుతుందని అన్నారు. మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జునను సంతనూతలపాడుకు ఇన్చార్జిగా పంపారని అక్కడ కూడా ఆయనకు పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. 100కార్లతో భారీ ర్యాలీగా వేమూరు చేరుకున్నారు. అధిక శాతం కొండేపి నుండి రావడం గమనార్హం. నియోజక వర్గంలోని మండలాల నుండి ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నాయకులు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగు చందన్ నాగ్ పాల్గొన్నారు.

సమావేశంలో వరికూటి అశోక్‌బాబు

సంక్షోభాలకు హ్యూమనిజమే పరిష్కారం

ప్రజాశక్తి ఇంకొల్లు రూరల్

రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమ ప్లాటినం జూబిలీ సందర్భంగా రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో రాడికల్ హ్యూమనిజం అధ్యయన తరగతులు మేదూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగాయి. రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమ చరిత్ర అంశంపై ఢిల్లీ ఇండియన్ రినైజాన్స్ సెంటర్ జీవిత కాలపు ట్రస్టీ ఎన్‌డి పాంచోలి వివరించారు. భారత హేతువాద సంఘ అధ్యక్షులు కుర్రా హనుమంతరావు రాడికల్ హ్యూమనిజం సాంస్కృతిక భావవిప్లవాన్ని కోరుకుంటుందన్నారు. ప్లాటినం జూబిలీ సావనీర్‌ను పత్రిక ఎడిటర్ మహిపాల్ సింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారత హేతువాద సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ గుమ్మా వీరన్న, రాడికల్ హ్యూమనిస్ట్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ శవరాజ్ సింగ్, భారత హేతువాద సంఘ వైస్ ఛైర్మన్ శ్రీనిపట్టతానం, జార్జి పుల్లాట్, రామావతార్ గుప్తా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

సమిష్టిగా పనిచేసి టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - కొల్లూరు

ఎన్నికలు త్వరలో రానున్న దృష్ట్యా టిడిపి కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గెలుపుతో పాటు అధిక మెజార్టీ కోసం కృషి చేయాలని మాజీమంత్రి నక్క ఆనందబాబు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం శనివారం నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లుగా ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. అవినీతి అక్రమాలతో ప్రజాదరణకు దూరమైన నాయకులు ఇక్కడి నుండి వెళ్లిపోతున్నారని అన్నారు. రాను ఎన్నికల్లో టిడిపి నూరు శాతం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి జెండా ఎగరవేస్తుందని అన్నారు. ఎంతమందిని మార్చి పోటీ చేయించిన టిడిపి గెలుపు ఖాయమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనకాల మధుసూదన్ ప్రసాద్, తూనుగుంట్ల సాయి బాబా, జొన్నలగడ్డ విజయబాబు, వై కరుణ శ్రీనివాసరావు, జగన్నాధరావు, పుణ్య శ్రీనివాసరావు, దినకర బాబు, రాయన ప్రసాద్, సిరాజుద్దీన్, జయశీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ం

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. రెండు వేర్వేరు కేసుల్లో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలోని వెదుళ్లపల్లిలో ట్రాక్టర్‌ను, పట్టణంలో లారీని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీటిపై రూ.35వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

ప్రధాన కార్యదర్శిగా గుమ్మా యల్లేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వైసిపి కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటించిన వివిధ కమిటీల్లో గుమ్మా యల్లేష్ యాదవ్ బీసీ సెల్ విభాగంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్థానం దక్కించుకున్నారు. ఇప్పటికే ఆయన భార్య గుమ్మా పద్మజ పెద్దదోర్నాల ఎంపిపిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వైసిపి జిల్లా ప్రచార విభాగం కార్యదర్శిగా రాజీవ్

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

వైసిపి జిల్లా ప్రచార విభాగపు జనరల్ సెక్రటరీగా నాగులుప్పలపాడు మండలం పోతవరం గ్రామానికి చెందిన ఢాకా రాజీవ్‌రెడ్డిని ఎంపిక చేశారు. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. తనను ఎంపిక చేయటంపట్ల సిఎం జగన్, ఒంగోలు ఎంఎల్ఎ బాలినేని శ్రీనివాసరెడ్డి, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, నాగులుప్పలపాడు ఎంపిపి నలమలపు అంజమ్మ, కృష్ణారెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. వికలాంగుల విభాగపు జిల్లా కార్యదర్శిగా చెందిన కాట్రగడ్డ శ్రీనివాసరావు ఎంపికయ్యారు.

ఓటర్ల విచారణ చేసిన వాళ్లకూ నోటీసులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పలు గ్రామాలలో గతంలో విచారించి ఆధారాలు సేకరించిన వారితో పాటు కొత్తవారికి కూడా పోస్ట్ ద్వారా ఫారం7 నోటీసులు ఇచ్చారు. తహశీల్దారు బ్రహ్మయ్యతో పాటు బిఎల్ఓలు, ఆర్ఐ, ఆర్ఓలు గ్రామంలో తిరిగి విచారించారు. గతంలో ఫారం7 అప్లై చేసి త్రీ మంత్స్ కమిటీ ద్వారా విచారించి ఆధారాలు సేకరించిన వారికి మళ్లీ రెండవ విడత నోటీసులు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నియమాలకు వ్యతిరేకంగా మళ్లీ మళ్లీ విచారించాలని ఓటర్లను, వారి కుటుంబ సభ్యులను వేధించటం సమంజసం కాదని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రాంతంలోనైనా ఒక వ్యక్తికి ఒకచోట ఓటు వారి ఇష్టప్రకారం ఉండటం సమంజసమేనని అన్నారు. కలెక్టర్ ఒక వ్యక్తి ఐదు లేక ఏడుపు మించి అభ్యంతర ఫారాలు నమోదు చేస్తే వహించమని అన్నారు. పలువురు వ్యక్తులు దాదాపు 100అభ్యంతర ఫారాలు నమోదు చేసినప్పటికీ వారిపై చర్యలు చేపట్టకపోవడంలో అంతర్యమేమిటిని ఓటర్లు నిలదీశారు. సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య ఓటర్లతో మాట్లాడుతూ గతంలో ఫారం7 అభ్యంతర దరఖాస్తులు విచారించిన వాటిని మళ్లీ విచారించమని ప్రకటించారని తెలిపారు. వాటితోపాటు కొత్తగా వచ్చిన అభ్యంతరాలను విచారిస్తున్నామని చెప్పారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత్ సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుపేదలకు ఉచితంగా అందజేస్తున్న ఉజ్వల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టంగుటూరు నిర్మల ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఎన్ బాలాజీ సూచించారు. స్థానిక పంచాయితీ కార్యాలయం ఎదురుగా మండలంలో తొలి విడతగా ఉజ్వల యోజన పథకం క్రింద 28 మంది నిరుపేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు.

ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా బ్రహ్మయ్య

ప్రజాశక్తి - కారంచేడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకల సేవా సంఘం సంయుక్త కార్యదర్శిగా కారంచేడుకు చెందిన బాలిక బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 - 25 సంవత్సరానికి గాను బ్రహ్మయ్య కమిటీలో బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆయన ఎన్నిక కావడం పట్ల గ్రామంలోని ఎస్టీలు అభినందనలు తెలిపారు.

అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గం స్థానికుడు, అందరి మన్ననలు పొందిన యువకుడు, గుంటూరులో ప్రముఖ వైద్యునిగా స్థిరపడిన డాక్టర్ బడిపాటి రాజు రాజకీయాలపై ఆసక్తి చూపుతూ డాక్టర్ వైఎస్ఆర్ స్ఫూర్తితో నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో 2014నుండి వైసిపి ఎమ్మెల్యే సీటు ఆశిస్తున్నారు.

డాక్టర్ బడిపాటి రాజు

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వైసిపి నాయకుడు కాసా రఘునాధరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా పెద్దదోర్నాలలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో పాలు, పండ్లు శనివారం పంపిణీ చేశారు. నిరు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు ఒంటేరు నాగేశ్వరరావు, యక్కంటి వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో అంగన్‌వాడీల ఫిర్యాదు

ప్రజాశక్తి-టంగుటూరు

అంగన్ వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో రైటర్ ఏడుకొండలును కలిసి ఫిర్యాదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ అంగన్వాడీల సమ్మె 5వ రోజుకు కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపు చేయాలి : ఎస్ఇ

ప్రజాశక్తి-టంగుటూరు

ఒక్క యూనిట్ విద్యుత్తును మనం ఆదా చేస్తే 2 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే అని ఏపీ సీపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కెవిజి సత్యనారాయణ పేర్కొన్నారు. వల్లూరు సమీపంలోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యుత్ పొదుపు వారోత్సవాల సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఇప్పటినుండే వినియోగదారులు విద్యుత్తు పొదుపు చిట్కాలు పాటిస్తూ విద్యుత్తును ఆదా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసులు, డిఈఈ ఆర్ మోహన్‌రావు, రూరల్ ఏఈఈ టి చంద్రశేఖర రావు, కళాశాల డైరెక్టర్ ఎవి భాస్కరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-టంగుటూరు

కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని దిశ ఎస్ఐ వి గౌతమి హెచ్చరించారు. పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 'బ్రేకింగ్ ది చైన్స్ ర్యాగింగ్ సైబర్ క్రైమ్ హెరాస్మెంట్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, డీన్ ఆర్ వీరాంజనేయులు, సఖి ఓఎస్సీ జ్యోతి సుప్రియ, స్టైప్ సీఈవో ఎం వివిఎస్ లోకేశ్వరరావు, టి శ్రీమన్నారాయణ, మాధవాచారి, సుబ్బారావు, డిటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

రెండవ జెఎస్‌పి సర్క్యూట్ 2023 కలకత్తా వాళ్ల నవంబర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఫొటోగ్రఫీ పోటీల్లో బాపట్ల మండలం ముత్తాయపాలెంకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ పివిఎస్ నాగరాజు తీసిన ఛాయా చిత్రాలకు బంగారు పతకం, చైర్మన్ ఛాయిస్ పతకం లభించాయి. ఈ సందర్భంగా నాగరాజును పలువురు ఫొటోగ్రాఫర్స్ అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న యాజమాన్యం

ఎస్‌జిఎఫ్ క్రికెట్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి - పర్చూరు

స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17క్రికెట్ జట్టుకు స్థానిక శ్రీ శాతవాహన విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు స్థానిక ఏపీఎ సబ్ సెంటర్ నందు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. షేక్ మహమ్మద్, అఖిల్, దుద్దు ప్రేమచరణ్, చల్లా ఇసాక్, బాణావత్ గణపతి నాయక్, చింత స్టీవెన్ పాల్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ తేళ్ల వెంకటరాము తెలిపారు. సబ్ సెంటర్ కోచ్ తులసి శివనాగేశ్వరరావు దగ్గర శిక్షణ పొందారని తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ అనురంజని, హెచ్‌ఎం కె జాన్ బోస్ అభినందించారు.

నామినల్ రోల్స్ పరిశీలించాలి

ప్రజాశక్తి - బాపట్ల

వచ్చే ఏడాది మార్చి18నుండి 30వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల నామినల్ రోల్స్‌లోని అంశాలను హెచ్‌ఎంలు నిశితంగా పరిశీలించుకోవాలని డిఇఒ పివిజె రామారావు శనివారం తెలిపారు. విద్యార్థి, తండ్రి, తల్లి పేరు, పుట్టిన తేదీ దిద్దుబాట్లు, విద్యార్థి ఎంచుకున్న మొదటి భాష, ద్వితీయ భాష వివరాలు స్పష్టంగా పొందుపర్చాలని అన్నారు. పాఠశాల మాధ్యమం, విద్యార్థి వైకల్యం, విద్యార్థుల ఓఎస్ఎస్‌సి సబ్జెక్ట్ కోడ్ వివరాలు తెలిసే విధంగా ఉండాలన్నారు. విద్యార్థుల గుర్తింపు గుర్తులు, ఏదైనా గుర్తించబడిన దిద్దుబాటు ఉంటే ఫోటో, విద్యార్థి సంతకం ఇతర సమస్యలకు సంబంధించి తప్పులు దొర్లితే సంబంధిత హెచ్‌ఎంలు పాఠశాల పదో తరగతి పబ్లిక్ పరీక్షల లాగిన్‌లో డిసెంబరు 16నుండి నుండి 20లోగా సరిచేసుకొనవచ్చని తెలిపారు.

డిఇఒ రామారావు

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫ్రెండ్స్ యూత్

క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

మండలంలోని కొండుబొట్లుపాలెంకు చెందిన కూనపరెడ్డి ఉమాశంకర్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండటంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని వేజెండ్ల శ్రీనివాసరావు శనివారం అందజేశారు. ఉమాశంకర్ కు త్వరలోనే క్యాన్సర్ వ్యాధి పూర్తిగా తగ్గిపోయి త్వరగా కోలుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, నరాలశెట్టి నాగరాజు, తన్నీరు గోపి, రాజ రమేష్ పాల్గొన్నారు.

తుపానుతో నష్టపోయిన

రైతులను ఆదుకుంటాం..

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తుపానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. బాపట్ల మండలం, ఈతేరులో నీటమునిగిన వరి పంటను జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తుపాను తీరం దాటి పది రోజులు గడుస్తున్నప్పటికీ వరద నీటిలోనే పొలాలు ఉన్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ అక్కడకు చేరుకున్నారు. గ్రామం పరిధిలో 610 హెక్టార్లలో వరిపంట సాగు చేసిన విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందులో 598 హెక్టార్లలో పంటలు తుపాను దాటికి దెబ్బతిన్నాయని, 610 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు 362 హెక్టార్లలో సర్వే పూర్తయిందన్నారు. సమీపంలోని మురుగు కాల్వ నుంచి దిగువకు నీరు వెళ్లకపోవడంతోనే పంట పొలాలన్నీ నీట మునిగాయని కలెక్టర్‌కు తెలిపారు. కాల్వ ఆక్రమణకు గురి కావడం, పూడికతీత పనులు చేయకపోవడం మరో కారణమని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రెండో పంట వేయడానికి అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మురిగిపోయిన వరి ఓదెలను కలెక్టర్ పరిశీలించిన తదుపరి రైతులతో మాట్లాడారు. తుపాను విపత్తుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా నిర్ణయం తీసుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. పంటల నష్టం అంచనాల సర్వే ఈనెల 18వ తేదీ లోగా పూర్తి చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. నష్టపోయిన రైతుల జాబితాను తక్షణమే గ్రామ సచివాలయంలో ప్రదర్శించాలని సామాజిక ఆడిట్ తదుపరి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న కలెక్టర్

మంత్రిగా జిల్లాకే ఏం చేయలా.!

- ఇక కొండపికి ఏం చేస్తారు.? - ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

జిల్లా మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ జిల్లాకే ఏమీ చేయలేదని, ఇక కొండపికి ఏం చేస్తారని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం రాత్రి శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సోమరాజుపల్లి రోడ్డు నుంచి గోపాల్‌నగర్ వరకు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ..' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మంత్రి సురేష్‌ను కొండపికి వైసిపి సమన్వయకర్తగా నియమించారని, ఆయన మంత్రిగా జిల్లాకే ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉండి.. ఎన్నో పాఠశాలలు మూత వేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కొండపికి ఏం చేస్తారని ప్రశ్నించారు. కొండపి నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వస్తుంటారు.. పోతుంటారని ఇది తాను చూస్తూనే ఉన్నానన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం పనిచేస్తామని, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాయితీకే సిలిండర్లు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, కొనపురెడ్డి సుబ్బారావు, ఇమ్మడిశెట్టి రామారావు, షేక్ సనావుల్లా, షేక్ సంధానిబాషా, చిగురుపాటి శేషగిరి, షేక్ అబ్దుల్ సుభాన్, సుదర్శి ప్రసాదరావు, శీలం చంటి, కలగుంట నరసింహ, పసుపులేటి శేషు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

నిత్యాన్నదాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్పీ అశోక్‌వర్ధన్, డీఎస్పీ విక్రమ్‌శ్రీనివాసరావు

నిత్యాన్నదాన కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

ఆపన్నులను ఆదుకోవడంలో శివం ఫౌండేషన్ మరో మైలు రాయిని దాటిందని ఏఎస్పి అశోక్‌వర్ధన్ అన్నారు. ఒంగోలు సంతపేటలోని వెంకయ్య స్వామి గుడి లైన్‌లో ఏర్పాటు చేసిన శివం కాశీనాయన నిత్యాన్నదాన క్షేత్రంను ట్రాఫిక్ డిఎస్పీ విక్రమ్‌శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఐదు సంవత్సరాలుగా వేలాదిమంది ఆకలిని తీరుస్తున్న శివం ఫౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరిని అభినందించారు. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ సభ్యులు మారెళ్ళ సుబ్బారావు, స్థల దాత నీరుకొండ విజయలక్ష్మి, కోసూరి శ్రీదేవి, మండవ లావణ్య, కొల్లా మధు, మహిళా కమిషన్ మాజీ రాష్ట్ర సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి పాల్గొన్నారు.

'సమగ్ర శిక్ష అభియాన్'

ఉద్యోగుల పెన్‌డౌన్

ప్రజాశక్తి-చీరాల

సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులైజేషన్, వేతన పెంపు బకాయి.. తదితర సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పెన్‌డౌన్ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులైజేషన్, వేతనాల పెంపు, తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం వివిధ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 20 నుండి పూర్తిస్థాయి సమ్మెలోకి వెళుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాగరాజు, జెవి రమణ, రమాదేవి, వెంకటేశ్వర్లు, శంకర్ పలువురు పాల్గొన్నారు.

చీమకుర్తి: సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఒకటో తేదీ జీతాలు వేయాలని ఉద్యోగులు శనివారం పెన్‌డౌన్ చేశారు. ఈ నెల 20 నుంచి సమ్మె చేస్తామన్నారు. ఉద్యోగుల పోరాటానికి మండలంలోని యుటిఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్‌టియు, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అధ్యక్షులు జే.యాకోబు, యూటీఎఫ్ నాయకులు పి.రమేష్, ఎస్‌టియు డి.నాగయ్య పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

పోరాటాల బాట

అంగన్‌వాడీలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు రాష్ట్రప్రభుత్వం ఎన్ని అవరోధాలు కల్పించినా అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతుందని యూనియన్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అంగన్‌వాడీలను బెదిరింపులకు గురిచేసేందుకు ప్రభుత్వం వివిధ రూపాల్లో ప్రయత్నాలు చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పగలగొడుతున్నారు. ప్రభుత్వం మొండివైఖరితో ఉన్నా.. అంగన్‌వాడీలు వెనక్కుతగ్గటం లేదు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పోరాటాన్ని ఉధృతం చేస్తున్నారు. వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలని, పనిఒత్తిడి తగ్గించాలనే తదితర డిమాండ్లతో ఆశా వర్కర్లు విధులను బహిష్కరించి 36 గంటలపాటు ధర్నా కార్యక్రమం చేపట్టారు. తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా అనేక చోట్ల ఆశావర్కర్లు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ గానీ, ఎక్స్‌గ్రేషియా గానీ ఇవ్వటం లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు సరైన భద్రతా సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వ ఉద్యోగులు అనే నెపంతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. తక్షణమే తమకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతున్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని పలు నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలను వైసిపి అధిష్టానం మార్చింది. అద్దంకి, వేమూరు, రేపల్లె, కొండపి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాల వైసిపి ఇన్‌ఛార్జీల మార్పునకు శ్రీకారం చుట్టింది. ప్రధానంగా మంత్రులుగా ఉన్న ఆదిమూలపు సురేష్‌ను యర్రగొండపాలెం నుంచి కొండపికి, మేరుగు నాగార్జునను వేమూరు నుంచి సంతనూతలపాడు ఇన్‌ఛార్జిలుగా మార్చారు. అద్దంకికి పాణెం హనిమిరెడ్డి పేరును ప్రకటించారు. కొండపి నుంచి వరికూటి అశోక్ బాబును వేమూరుకు ఇన్‌ఛార్జిగా పంపారు. రేపల్లె నియోజకవర్గంలో పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న మోపిదేవి వెంకటరమణను తప్పించి డాక్టర్ ఈపూరు గణేష్‌ను ఇన్‌ఛార్జిగా తెచ్చారు. యర్రగొండపాలెంకు ఇంకా ఎవరినీ ఇన్‌ఛార్జిగా నియమించలేదు. మోపిదేవి వెంకటరమణ, కృష్ణచైతన్యలను పక్కనపెట్టారు. రెండు జిల్లాలలోను ఇంకా పలు మార్పులు ఉంటాయని వైసిపి పెద్దలు చెబుతున్నారు. అద్దంకి నుంచి కృష్ణచైతన్య తుదిగా తానే పోటీలో ఉంటానని ప్రకటించారు. రేపల్లెలో వైసిపికి చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు దాదాపు 150 మంది తమ పదవులకు రాజీనామాలిచ్చారు. మోపిదేవి మీడియా సమావేశం పెట్టి అధిష్టానం మాట ప్రకారం వెళతామని స్పష్టం చేశారు.

తుపాను కారణంగా బాపట్ల జిల్లా రైతులు అపారంగా నష్టపోయారు. లక్షల ఎకరాల్లో వరి పైరు వరదనీటిలో మునిగిపోయింది. అన్ని రకాల మెట్ట పైర్లు కూడా దెబ్బతిన్నాయి. మొన్నటివరకు నీరు అందక పంటను నష్టపోయిన రైతులు నేడు పంట చేతికి వచ్చే దశలో తుపాను కారణంగా భారీవర్షాలతో రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. తుపాను కారణంగా జిల్లాలో వివిధ పంటలు నీట మునిగి 3,33,300 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 1,98,535 ఎకరాల్లో వరిపైరుకు నష్టం వాటిల్లింది. మొక్కజొన్న, శనగ, మినుము, పొగాకు, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ వంటి పలు ఇతర రకాల పంటలకు 1,34,765 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. జిల్లాలో మొత్తంగా వ్యవసాయ పంటలకు రూ.149 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో 20,223 ఎకరాల్లో ఉద్యానవన పంటలైన మిరప, అరటి, పసుపు, కూరగాయలు, పూల తోటల రైతులు అపారంగా నష్టపోయారు. రూ.14 కోట్ల 64 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ప్రతిపాదనలు పంపారు. తక్షణమే పంటనష్టం నివేదికలు పూర్తి చేసి ఆర్థిక సాయం అందే చర్యలు వేగవంతం చేయాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

కరణం బలరాంను కలిసిన హనిమిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు

వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన పాణెం హనిమిరెడ్డి శనివారం చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిని ఒంగోలులోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అద్దంకిలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

బలరాంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హనిమిరెడ్డి

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోండి

జేసీ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక మినీ స్టేడియం ప్రాంగణంలో ఓటు నమోదు, వినియోగంపై నిర్వహించిన అవగాహన (స్వీప్) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్.శ్రీలత, ఆర్డీవో విశ్వేశ్వరరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఒంగోలు తహశీల్దార్ పి.మురళి, జిల్లా ఎన్నికల విభాగ ఇన్‌చార్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ శ్రీనివాసులు

ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేయాలి

బాపట్ల జిల్లా: రానున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఆయన వెంట డిఆర్ఒ పి.వెంకటరమణ, ఆర్డీవో జి.రవీందర్ ఉన్నారు.

ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం

చీమకుర్తి: 80 ఏళ్ల దాటిన వృద్ధులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం ఎలక్షన్ కమిషన్ కల్పించినట్లు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్.వరకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో 80 సంవత్సరాలు దాటిన ఓటర్లకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు.